పింఛన్ పెంపు సంతోషకరం

- దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నర్సంపేట: సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు, నాయకులు

నర్సంపేట /ఖానాపురం : దివ్యాంగులకు పింఛన్ పెంచడం సంతోషకరమని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి, డివిజన్ అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు రూ.3,016ఉన్న పింఛన్‌ను రూ.4,116లకు పెంచారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపంవద్ద దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, పట్టణ పార్టీ నాయకులు మండల శ్రీనివాస్, గోనె యువరాజు, పుల్లూరి స్వామి, పుట్టపాక కుమారస్వామి, మచ్చిక రాజుగౌడ్, దొమ్మాటి సంతోష్, దివ్యాంగుల పట్టణ కన్వీనర్ జనగం లక్ష్మణ్, ఊర్మిళ, రుద్రారపు రజిత, బండారి శైలజ, పుప్పాల రజిత, ప్రదీప్‌కుమార్, ఆనంద్,కుమారస్వామి, లక్ష్మయ్య, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

వర్ధన్నపేట : దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ రూ.3,016నుంచి రూ.4,116లకు పెంచినందుకు గాను దివ్యాంగులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కట్ర్యాల సర్పంచ్ గుజ్జ సంపత్‌రెడ్డి, వీరబ్రహ్మం, కొల్లేటి రాజు, గొడ్డేటి రాములు, బొమ్మగాని సంపత్, రాజు, ఎల్లయ్య, లింగమూర్తి, కాశీం రాధిక, వెంకటమ్మ, సుభద్ర, పారిజాతం పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : దివ్యాంగుల పింఛన్ పెంపును హర్షిస్తూ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సోనబోయిన రవీందర్, గాండ్ల నర్సింహాస్వామి, చింత కుమారస్వామి, అల్లాటి గోపాల్‌రావు, రాజు, పోశాలు, నాగరాజు, రాజేష్, దిలీప్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, దయాకర్‌రావు చిత్రపటాలకు..

రాయపర్తి : దివ్యాంగుల పింఛన్ రూ.1,000 పెంచినందుకు గాను సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు శనివారం దివ్యాంగులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మూనావత్ నర్సింహనాయక్, సురేందర్‌రావు, మధు, వనజారాణి, ఎండీ నయీం, గారె నర్సయ్య, యాదగిరిరెడ్డి, ఎల్లస్వామి, డెక్క విజయ్, రావుల వెంకట్‌రెడ్డి, విక్రమ్, వెంకన్న, రవీందర్ పాల్గొన్నారు.



ఖానాపురం: క్షీరాభిషేకం చేస్తున్న బాధ్యులు



దుగ్గొండి: సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు



వర్ధన్నపేటలో..



రాయపర్తిలో..

పర్వతగిరిలో..

పర్వతగిరి : దివ్యాంగుల పింఛన్‌ను పెంచడంతో మండలంలోని గోరుగుట్టతండాలో సర్పంచ్ వెంకన్న ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

చెన్నారావుపేట : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పింఛన్ పెంపుపై నాయకుడు పల్లకొండ కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు.

సుపరిపాలనతో అభివృద్ధి



మాట్లాడుతున్న ఆంగోత్ అరుణ

వర్ధన్నపేట : సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ అధ్యక్షత వహించగా అరుణ మాట్లాడారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న వర్ధన్నపేటను డీసీ తండా గ్రామ పంచాయతీని విలీనం చేసుకుని కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో చేపట్టి ఆదర్శంగా నిలపడం జరిగిందన్నారు. మురుగు కాల్వల నిర్మాణం, మిషన్ భగీరథ నీరు తదితర పనులతో పాటు సమీకృత మార్కెట్, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బోనాల భరత్‌రాజ్ విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తోటకూరి రాజమణి, తుమ్మల రవీందర్, పాలకుర్తి సుజాత, మేనేజర్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది, రీసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఫిర్యాదు చేయలేదు



సంగెం : చెరువు మట్టి అక్రమ తరలింపుపై తాము వరంగల్ ఆర్డీఓ మహేందర్‌జీకి ఫిర్యాదు చేయలేదని వార్డు సభ్యులు కృష్ణ, స్రవంతి, ఆనందం తెలిపారు. శనివారం పల్లారుగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామితో కలిసి వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కొందరు వ్యక్తులు తమపై కావాలనే బురదచల్లడానికే తమపేర్లను వాడుకున్నారని తెలిపారు. పత్రికల్లో వచ్చిన వార్తల్లో నిజం లేదని ఖండించారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



గీసుకొండ : మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్‌తో పాటు బీసీ సెల్ మండల అధ్యక్షుడు వజ్ర రాజు, మండల యూత్ అధ్యక్షుడు సంతోష్‌రాజు, శివ, నాగార్జున, సందీప్, గోపాల్ ..రేవంతర్‌రెడ్డిని కలిసి మండలంలోని పార్టీ పరిస్థితిని ఆయనకు వివరించారు.

ఎస్సైని కలిసిన..



వర్ధన్నపేట : ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరుకుడు వెంకటయ్య, గుజ్జ రవీందర్‌రెడ్డి, ఎండీ అక్బర్, నాంపెల్లి రవీందర్, ఉప్పునూతుల దేవేందర్, భూక్యా మల్లునాయక్, భూక్యా సోమ్లా, భూక్యా రామోజీ తదితరులు పాల్గొన్నారు.

‘2కే రన్’ను విజయవంతం చేయాలి

దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 12న వర్ధన్నపేట పట్టణంలో నిర్వహించ తలపెట్టిన 2కే రన్‌ను విజయవంతం చేయాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో ఆయన మాట్లాడారు.

జర్నలిస్టులకు తీపి కబురు అందించాలి

చెన్నారావుపేట : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగిసే లోపు రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు తీపి కబురు అందించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు కోరారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. ప్రభుత్వం ఇంటి స్థలాలతో పాటు డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి



ఖానాపురం : మండలంలోని అశోక్ నగర్‌లో వడదెబ్బతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన యాకుబ్‌పాషా(49) భవన నిర్మాణ పనులకు వెళ్లాడు. పనులు ముగించుకోని ఇంటికి వచ్చాడు. అనంతరం బస్టాండ్ వద్దకు వెళ్లి వాంతులు చేసుకున్నాడు. అక్కడే ఉన్న ఆటోలో కూర్చొని అందులోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు..



పర్వతగిరి : మండలంలోని చెరువుకొమ్ముతండాలో విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..గ్రామానికి చెందిన బానోత్ వీరన్నకు చెందిన ఆవు శనివారం ఉదయం మేతకు వెళ్లింది. ఈక్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎలాంటి రక్షణ లేకపోవడంతో ఆవు మేత మేస్తూ అటుగా వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని, తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు వీరన్న కోరాడు.

రేపు సర్వసభ్య సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం(రేపు) మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు.

రాజీవ్ ఉచిత బీమా.. కార్యకర్తలకు ధీమా



బీమా చెక్కు అందజేస్తున్న ఇనుగాల తదితరులు

సంగెం : రాజీవ్ గాంధీ ఉచిత బీమా పాలసీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ధీమా ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ పరకాల ఇన్‌చార్జ్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు.మండలంలోని లోహిత గ్రామానికి చెందిన నాగినేని సంపత్‌రావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా రాజీవ్‌గాంధీ ఉచిత బీమాలో సభ్యత్వం పొంది ఉన్నందున బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరపున రూ.2లక్షల బీమా చెక్కును వెంకట్రామ్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, కొండేటి కొమురారెడ్డి, మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, సంపత్‌రెడ్డి, నాగరాజు, సదయ్య, చంద్రశేఖర్, రవి,చేరాలు, సత్యం, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ఉద్యమకారుడి రాజీనామా



నర్సంపేట : ఉద్యమ ఆశయం నెరవేరలేదని, తుది దశ తెలంగాణ ఉద్యమం కొనసాగించాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం తన రాజీనామా పత్రాన్ని నర్సంపేటలోని అమరవీరుల స్తూపానికి అంటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు కల సాకారం దిశగా కేసీఆర్ పాలన కొనసాగడం లేదని, మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. అమరుల త్యాగాల మీద ఏర్పడిన స్వరాష్ట్రం అమరుల ఆశయాలకు వ్యతిరేకంగా పాలన కొనసాగుతుందని నిరసిస్తూ ఉద్యమకారుడిగా ఆత్మాభిమానం చంపుకోలేక బీఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడి పదవికి, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

బడుగుల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- చాపలబండలో హాథ్‌సే హాథ్ జోడోయాత్ర



యాత్ర నిర్వహిస్తున్న దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి : పేద ప్రజలు, రైతాంగం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పాటుపడుతుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో శనివారం రాత్రి హాథ్‌సే హాథ్ జోడోయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దొంతికి మంగళ హారతులు, డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. దేశంలో, రాష్ట్రంలో సుపరిపాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ వెంటనే అన్నదాతలకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామన్నారు. కార్యకర్తలు పట్టుదలతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పాలాయి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఓదేలు, శ్రీనివాస్, అల్లాటి ప్రభు పాల్గొన్నారు.

రుణ పథకంలో గీతకార్మికులను చేర్చాలి



నర్సంపేట: అమరవీరుల స్తూపం వద్ద రాస్తారోకో చేస్తున్న నాయకులు



నల్లబెల్లి: రాస్తారోకో చేస్తున్న నాయకులు

నర్సంపేట : బీసీ కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష రుణ పథకంలో గీత కార్మికులకు సైతం చేర్చాలని గౌడ జన హక్కుల పోరాట మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలతో కుల వృత్తిని నిర్వహించే మొదటి వర్గం గౌడ కులస్తులు అన్నారు. ప్రమాదమని తెలిసిన గౌడ కులస్తులు గీత వృత్తిని నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. బీసీ సామాజిక వర్గంలో గౌడ కులస్తులకు ఇప్పటి వరకు ఎలాంటి రుణ, సంక్షేమ పథకాలు అందలేదన్నారు. 12శాతం ఉన్న గీత కార్మికులకు ఇంత వరకు ఏమి ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా గౌడ కులస్తులకు గౌడబంధు పథకం వర్తింపచేయాలని, ఏజెన్సీ గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గీత కార్మికులకు తాటిచెట్లు ఎక్కే(సేఫ్టీ) మోకు యంత్రాలు మంజూరు చేయాలని, మెడికల్ బోర్డు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ నాయకులు గంప రాజేశ్వర్, గొడిశాల సదానందం, కందుల శ్రీనివాస్, సోల్తి సారయ్య, మాచర్ల ఐలుమల్లు, దొంతి సంతోష్, జూలూరి హరిప్రసాద్, మచ్చిక రాజు, గోపగాని శోభన్, గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘గీత బంధు’ ప్రకటించాలని రాస్తారోకో

నల్లబెల్లి : ‘గీత బంధు’ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నల్లబెల్లి క్రాస్ రోడ్‌లోని జాతీయ రహదారిపై శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల అధ్యక్షుడు కామగోని గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గీత బంధు ప్రకటిస్తూ ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు అందించాలని కోరారు. నాయకులు పెరుమాండ్ల రాజ్‌కుమార్ గౌడ్, సుద్దాల ఆనంద్, నాగపురి రమేష్, పెరుమాండ్ల శ్రీనివాస్, ముత్యాల కుమార్, రవికుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

తృటిలో తప్పిన ప్రాణప్రాయం



విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

నెక్కొండ : ఓ కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ప్రమాదవశాత్తు ఢీకొన్న సంఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వరంగల్ పట్టణానికి చెందిన ఇజ్జగిరి రాజ్‌కుమార్ తన కుటుంబంతో కలిసి కారులో నెక్కొండ మీదుగా మండలంలోని అలంకానిపేటకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో నెక్కొండ బైపాస్ రోడ్డులో కారు అదుపుతప్పి సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం విరిగి కారుపై పడింది. దీంతో విద్యుత్ మెయిన్ లైన్ తెగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ప్రమాదం కారణంగా సుమారు రూ.70 వేల నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ ఏఈ చిరంజీవి తెలిపారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న రాజ్‌కుమార్, అతని భార్య రచన, ఇద్దరు చిన్నారులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తృటిలో తప్పిన ప్రాణప్రాయంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

‘బీసీ బంధు’ వెంటనే ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఓర్సు తిరుపతి

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద బీసీ కుటుంబానికి రూ.10లక్షల బీసీబంధు ఇవ్వాలని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ప్రజలపై హఠాత్తుగా ఎందుకు అంత ప్రేమ పుట్టిందో ప్రభుత్వం చెప్పాలన్నారు. కేవలం ఎన్నికల్లో బీసీల ఓట్ల కోసమే కొత్తగా బీసీబంధు ప్రకటన చేశారని, గతంలో బీసీ కులాలకు చెందిన వారు బీసీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిపై ఇంత వరకు ఊసే లేదన్నారు. ఇప్పుడు రూ.లక్ష ఇచ్చి బీసీ కులాలను మోసం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. గతంలో బీసీలను విస్మరించిన ప్రభుత్వాలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని, నేడు కూడా బీసీలకు చేసిన అన్యాయానికి బీఆర్‌ఎస్ పార్టీ కాలగర్భంలో కలిసే రోజులు దగ్గరపడ్డాయన్నారు. బీసీలకు రుణాలు అందించి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో బత్తిని రాజేందర్, జూలాపల్లి రాజేశ్వరరావు, తుమ్మలపల్లి సందీప్, గోపు మహేందర్‌రెడ్డి, భూసాని సుధాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దైవానుగ్రహంతో సంతోషంగా ఉండాలి

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



ఖానాపురం: ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పెద్ది దంపతులు తదితరులు

ఖానాపురం : దైవానుగ్రహంతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారావుపేటలో నూతనంగా నిర్మించిన రామాలయం, శివాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు శనివారం వైభవంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.1.7 కోట్లను గ్రామస్తులే సమకూర్చుకుని ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావుపద్మ దంపతులు, జెడ్పీటీసీ బత్తిని స్వప్న, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్, వెన్ను సమ్మయ్య, వెంకటనర్సయ్య, ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విగ్రహ ప్రతిష్ఠాపనలు

నల్లబెల్లి : మండలంలోని మేడపల్లి, రాంపూర్ జంటగ్రామాల్లో నిర్మించిన సీతారామాంజనేయస్వామి దేవాలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాశిపీఠ ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ 108 గురుసిద్ధ మణికంఠ శివాచార్య మహాస్వామి స్వహస్తములతో నాగశిల ధ్వజస్తంభం, నవగ్రహ, పోచమ్మతల్లి విగ్రహాలకు యంత్ర ప్రతిష్ఠ చేశారు. వీరశైవ ఆగమ పండితులు బెలిగినిమఠం రాజకోటయ్య స్వామి, అంగడిమఠం భువనేశ్వరస్వామి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ తదితర పూజలు నిర్వహించారు.

రాంపూర్‌లో..

రాంపూర్ గ్రామంలో బొడ్రాయి, పోచమ్మ, హనుమాన్ విగ్రహాల పునః ప్రతిష్ఠ, రూ.2 కోట్ల నిధుల అంచనాతో నిర్మించనున్న శివాలయానికి భూమి పూజ శనివారం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కొండగూడూరు వీరబ్రహ్మం ఆధ్వర్యంలో విగ్రహాలకు యంత్ర ప్రతిష్ఠ చేసి ఆయా దేవాలయాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం మహాన్నదానం చేశారు. ఆయా పూజల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గందె శ్రీనివాస్ గుప్త, విడియాల ప్రభాకర్ రావు, మేడపల్లి, రాంపూర్ గ్రామాల సర్పంచ్‌లు లావుడ్యా తిరుపతి, చింతపట్ల సురేష్, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.



యంత్ర ప్రతిష్ఠ చేస్తున్న మణికంఠ శివాచార్య మహాస్వామి

ముగిసిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామంలో పోచమ్మ, మైసమ్మ తల్లి దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ముగిసింది. శనివారం గర్త, తర్న, బీజన్యాసములు నిర్వహించిన అనంతరం ఉదయం పూజలు, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం అమ్మవారి రక్షా తీర్థప్రసాధ వితరణను అప్పె నాగేశ్వర శర్మ, నాగార్జున శర్మలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



రాయపర్తి: కొలన్‌పల్లిలో..



సంగెం: కుంటపల్లిలో ప్రతిష్ఠించిన పోచమ్మ తల్లి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో ధ్వజశిఖర ప్రతిష్ఠ

రాయపర్తి : మండలంలోని కొలన్‌పల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర, సీతారామ, లక్ష్మణ హనుమత్ సుబ్రహ్మణ్య నవగ్రహ పంచముఖ ఆంజనేయ గణపతి, నంది ధ్వజ శిఖర ప్రతిష్ఠ ప్రారంభ కార్యక్రమాలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మూనావత్ నర్సింహానాయక్, సర్పంచ్ రాజేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



నల్లబెల్లి : మండల కేంద్రానికి చెందిన ఎర్రల సుమన్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. కాగా చిన్ననాటి మిత్రులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించి చేయూతనిచ్చారు. మృతుడి భార్య మానసకు రూ.28 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను పాఠశాల శాశ్వత దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా అందించారు.

ఆర్థికసాయం

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పట్టాపురం కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.